# విజయం
అక్షర సమరానికి నాంది..

https://vijayamdaily.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 బుధవారం సెప్టెంబర్ 06 2023 https://vijayamdaily.com






# తుమ్మల చేరికకు ముహూర్తం ఖరారు..!

- అదే రోజు షర్మిళ చేరిక.. పార్టీ విలీనం
- ఎమ్మెల్యే రాజయ్యతో పాటు మరికొంత మంది కీలక నేతలు పార్టీలో చేరే అవకాశం
- త్వరలోనే హైదరాబాద్‌కు సోనియా, రాహుల్
- సీడీబ్ల్యూసీ సమావేశం అనంతరం పార్టీలో చేరే అవకాశం
- భారీ జనసమీకరణతో రాజదానికి తుమ్మల..?


(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖారారైనట్లే కనిపిస్తోంది.. దాదాపుగా తేది ఖారారు చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం.. అదే రోజున స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ఆర్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ కూడా పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు ఆమె స్థాపించిన వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ ని విలీనం చేసే అవకాశం ఉంది. అందుకు గాను ఆ ఇద్దరు నేతలకు సమాచారం వచ్చినట్లుగా తెలుస్తోంది.. అంతే కాకుండా అదే రోజున బీఆర్ఎస్ పార్టీ నుంచి టిక్కెట్ దక్కని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది.. భారీ సంఖ్యలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముఖ్యనాయకులు అదే రోజు పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది..ఈ విషయంపై తెలంగాణ పీసీసీ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పుడు పార్టీలో చేరతారు.. ఎవరేవరు చేరతారనే విషయంపై 'విజయం' ప్రతినిధి అందించే ప్రత్యేక కథనంమీ కోసం..

మీగతా 6లో..

## త్వరలో సోనియా, రాహుల్ తెలంగాణకు రాకా





అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్, సోనియా గాంధీలు నిర్ణయించారు. సౌత్ ఇండియాకు మేజర్ సిటీగా హైదరాబాద్ ఉండటం, ఇక్కడ సౌకర్యాలు మెరుగ్గా ఉండటం, వాతావరణం బాగుండటంతో హైదరాబాద్ కేంద్రం గా సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహించాలని అగ్రనేతలు భావించారు. ఈ మేరకు ఈనెల 16, 17న రెండు రోజుల పాటు హైదరాబాద్ లో సీడబ్ల్యూసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఏఐసీసీ కీలక నేతలందరు, సీడబ్ల్యూసీ సభ్యులు అందరు ఈ సమావేశానికి హాజరవుతారు. ఈనెల 16న సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతుంది. ఆ తరువాత 17న భారీ బహిరంగ సభను హైదరాబాద్ లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5లక్షల మంది ఈ సభకు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసే అవకాశం ఉంది. అయితే అదే సభ రోజున మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైఎస్ షర్మిళ, మాజీ మంత్రి రాజయ్య, వేముల వీరేశం, మైనంపల్లి తో పాటు మరికొంత మందిని సోనియాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేర్చుకునే అవకాశం ఉంది. అందుకు గాను ఈ విషయంపై పార్టీలో చేరే వారికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. చూద్దాం. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు జరగబోతాయో..?

## చేరికకు ముహూర్తం ఖరారు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరికకు ముహూర్తం ఖరారైంది.. ఈనెల 16 లేదా 17న బహిరంగ సభ సాక్షిగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గేతో పాటు డీకే శివకుమార లాంటి దిగ్గజ నేతలు సమక్షంలో తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో చేరేందుకు ముహూర్తాన్ని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తుమ్మల నాగేశ్వరరావుతో పాటు వైఎస్ షర్మిళ, మాజీ మంత్రి రాజయ్య, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కూడా అదే రోజు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ రాకా అసమ్మతిగా ఉన్న కొందరు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యులు, బీజేపీ పార్టీ కీలక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వారితో పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత తో పాటు జాయినింగ్ కమిటీ కూడా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది..

https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 బుధవారం సెప్టెంబర్ 06 2023 https://vijayamdaily.com





# అభయ 'హస్తం' ఎవరికో..?

- కాంగ్రెస్‌లో పోటీకి భారీగా దరఖాస్తులు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 121 దరఖాస్తులు
- మధిరకు 2- ఇల్లందుకు 32 దరఖాస్తులు
- స్టీరింగ్ కమిటీ చైర్మన్‌ను కలిసిన పువ్వాళ దుర్గాప్రసాద్

2లో..

- అభ్యర్థుల జాబితా లిస్ట్‌ను అందజేసిన ఖమ్మండీసీసీ అధ్యక్షుడు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉమ్మడి ఖమ్మం జిలాలో కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లాలో పోటీ చేసేందుకు అశావాహులు పోటీ పడ్డారు. రాష్ట్రంలోనే అత్యధిక దరఖాస్తులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రావడం గమనర్హం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 10 నియోజకవర్గాలుండగా, మొత్తం 121 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో 60శాతం ఎస్సీ,స్టీ రిజర్వేషన్ కల్గిన వారు ఉంటే, 10శాతం బీసీలు, 30శాతం ఓసీలు ఉన్నారు. అత్యధికంగా జనాభా కల్గిన బీసీలు కేవలం 10 శాతం మంది దరఖాస్తులు చేసుకోవడం గమనర్హం. జనరల్ స్థానంలో కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు అత్యధికంగా దరఖాస్తులు చేసుకున్నారు. ఇక రాష్ట్ర సీఎల్పీ నేతగా పనిచేస్తున్న భట్టి విక్రమార్కకు కూడా పోటీ ఉంది.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క తో పాటు కోటా రాంబాబు దరఖాస్తు చేశారు.





# ప్రజల కోసమే పనిచేస్తున్నా..!

2లో..

- మున్నేరు కు ఆర్సీసీ గోడ ముంపు ప్రజలకు శాశ్వత పరిష్కారం
- 60ఏండ్ల కల నెరవేర్చిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు
- విలేకర్ల సమావేశంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

## గురుకుల ఉపాధ్యాయులకు
# శుభవార్త ..!

- గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల జీతం, బేసిక్ పేతో పాటు ఆరు నెలల ప్రసూతి సెలవులు
- ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు కానుక
- హర్షం వ్యక్తం చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

2లో..

(ఖమ్మం -విజయం న్యూస్)

ఉపాధ్యాయ దినోత్సవ కానుకగా గురుకుల పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గత 16 సంవత్సరాలుగా పని చేస్తున్న 567 మంది కాంట్రాక్టు





# ఒక్క అవకాశం ప్లీజ్..

- స్క్రీనింగ్ కమిటీని కలిసిన జిల్లా నేతలు
- తనకు టికెట్ ఇవ్వాలని కోరిన జావిద్, రాయల, మానవతరాయ్, రాందాసు
- అన్ని వర్గాల సహకారం ఉందని వివరణ
- మైనార్టీలు, ఇతర సామాజిక వర్గాల నుంచి పూర్తి మద్దతు ఉందని ప్రకటన 6లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)


హైదరాబాద్‌లోని గాంధీభవన్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యూ కట్టారు.. ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు మహ్మద్ సిద్దిక్ లు గాంధీభవన్ కు రాగా,

# అభయ 'హస్తం' ఎవరికో..




(మొదటిపేజీ తరువాయి..)

అలాగే భద్రాచలం ఎమ్మెల్యేకు కూడా పోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. భద్రాచలం నియోజకవర్గానికి మొత్తం 3 దరఖాస్తులు రాగా, పోడెం వీరయ్యతో పాటు గొండి బాలయ్య, పేర్ల క్రిష్ణబాబు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ రెండు నియోజకవర్గాలకు దాదాపుగా ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న భట్టి విక్రమార్క, పోడెం వీరయ్యలకు టిక్కెట్ దక్కే అవకాశం ఉంది. ఇక మరో ఎస్సీ నియోజకవర్గమైన సత్తుపల్లికి కూడా కాంగ్రెస్ నేతలు దరఖాస్తు చేసుకునేందుకు పోటీ పడ్డరు. సత్తుపల్లిలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉండగా, ఆయన దరకాస్తు చేసుకున్నారు. ఆయనతో పాటు మరో 9మంది దరఖాస్తు చేసుకున్నారు.



**ఎన్నికల కమిటీ చైర్మన్‌ను కలిసి జాబితాను అందజేసిన డీసీసీ అధ్యక్షుడు**

తెలంగాణ ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎంపీ. కె.మురళీధరన్ మంగళవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ కు రాగా, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన అశావాహులు దరఖాస్తులు చేసుకోగా, ఆ జాబితాను సీల్డ్ కవర్ లో ఎన్నికల కమిటీ చైర్మన్ కు అందజేశారు. జిల్లా లోని అభ్యర్థుల జాబితాను సమర్పించి,జిల్లా లోని రాజకీయ పరిస్థితులను సవివరంగా వివరించారు. రాజకీయ పరిస్థితులు, 2014 నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో పార్టీ గెలుపు, బలోపేతం, రాబోయే ఎన్నికల పరిస్థితులను వివరించారు.

## ఇల్లందులో దరఖాస్తులను కుమ్మేసిన నాయకులు

ఉమ్మడి ఖమ్మ జిల్లాలోనే ఇల్లందు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తుగా కుమ్మేశారు. మొత్తం 32 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకోవడం గమనర్హం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి సుమారు 15 దరఖాస్తులు కంటే తక్కువగానే వచ్చాయి.. కానీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలో ఏకంగా 32 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తులు చేసుకోవడం గమనర్హం. రాష్ట్రంలోనే అత్యధిక దరఖాస్తులు వచ్చిన జాబితాలో మొదటి స్థానం సాధించింది ఇల్లెందు నియోజకవర్గం. ఆ తరువాత వైరా నియోజకవర్గానికి 15, పినపాక నియోజకవర్గాని 17 దరఖాస్తులు వచ్చాయి.

## జనరల్ స్థానాలకు భారీగా దరఖాస్తులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, కొత్తగూడెం, పాలేరు మూడు జనరల్ స్థానాలు ఉన్నాయి. ఈ స్థానాలకు కూడా యమకిరాకే పలికింది. అత్యధికంగా డబ్బు రాజకీయం సాగే ఈ నియోజకవర్గంలో భారీగా దరఖాస్తులు రావడం గమనర్హం. కొత్తగూడెం నుంచి 10, పాలేరు నుంచి 14, ఖమ్మం నుంచి 9 దరఖాస్తులు వచ్చాయి. మాజీ ఎంపీ పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి ఆ మూడు నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకోగా, ఆయన అనుచరుడు మువ్వా విజయ్ బాబు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకున్నారు.

**1) మధిర-2 భట్టి** విక్రమార్క, కోటా రాంబాబు

**2) భద్రాచలం- 3** పొడెం వీరయ్య, గోండి బాలయ్య, పేర్ల క్రిష్ణబాబు

**3) కొత్తగూడెం -10 పొంగులేటి** శ్రీనివాస్ రెడ్డి, నాగా సీతారాములు, ఎడవల్లి క్రిష్ణ, పోట్ల నాగేశ్వరరావు, మోత్కూరి ధర్మారావు, కొదుమూరి శ్రీనివాస్ రావు, సునాత్ శంకర్ నాయక్, ఊకంటి గోపాల్ రావు, తోట దేవిప్రశన్న, లక్కినేని సురేందర్ రావు,

**4)సత్తుపల్లి- 10-సంభాని** చంద్రశేఖర్, కోటూరి మానవత్ రాయ్, చింతమల్ల రవికుమార్, వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, చింతపమల్ల పద్మ, మట్టా దయానంద్ విజయ్ కుమార్, మట్టారాగమయి, కొండూరి సుధాకర్, తోటమల్ల నవీన్ కుమార్, బొడ్డు బొందయ్య,

**5) వైరా- 15-** పాలకుర్తి నాగేశ్వరరావు, బానోతు బాబు(అర్జున్), బానోతు బాలాజీ నాయక్, ధరావత్ రామూర్తి నాయక్, బానోతు సైదేశ్వరరావు, లకావత్ చందర్ నాయక్, బండ్ల రాంబాబు, అంగోతు శ్రీమన్నారాయణ, బానోతు విజయబాయి, దుంగ్రోతు వెంకటేశ్వరరావు, కుటాడి కుమార్, లకావత్ సైదులు, భూక్యా బిక్షపతి రాథోడ్,

**6) పాలేరు- 14 పొంగులేటి** శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీరామ్ యాదవ్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, రాయల నాగేశ్వరరావు, బైరి హరినాథ్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి , బెల్లం శ్రీనివాస్, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఎరసాని శివశంకర్ రెడ్డి, మువ్వా విజయ్ బాబు, రామసహాయం మాదవిరెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయుడు సత్యనారాయణ, సభావత్ రాములు నాయక్

**7) ఖమ్మం 9 - పొంగులేటి** శ్రీనివాస్ రెడ్డి, పరుచూరి మురళీ క్రిష్ణ, డాక్టర్ లోకేష్ యాదవ్ గంగదేవుల, మానుకొండ రాధాకిషోర్, షేక్ చోటాబాబు, నున్నా రామక్రిష్ణ, పుచ్చకాయల వీరభద్రం, మువ్వా విజయ్ బాబు, మహ్మద్ జావిద్

**8) పినపాక - 17- గొండి** వెంకటేశ్వర్లు, కణితి బాస్కర్ రావు, దినసరి సూర్య, పాయం వెంకటేశ్వర్లు, అశు సరస్వతి, డాక్టర్ చందా సంతోష్ కుమార్, అలేం రవికుమార్, కోమరం లక్ష్మణ్ రావు, బట్టా విజయ్ గాంధీ, కాటిబోయిన నాగేశ్వరరావు, కణితి క్రిష్ణ, వూకే ముద్దారాజు, పాలేబోయిన శ్రీవాణి, తెల్లం నాగేశ్వరరావు, కోమరం కాంతారావు, అనంద్ కిషోర్, దుంగ్రోతు వెంకటేశ్వరరావు,

**9) అశ్వరరావుపేట- 8 తాటి** వెంకటేశ్వర్లు, వీశం ప్రేమ్ కుమార్, వగ్గెల పూజ, సున్నం నాగమణి, బానోతు దంజూ, దారబోయిన రమేష్, జారె అధినారాయణ, కట్రాం నర్సింహారావు

**10) ఇల్లందు-32- బానోతు** విజయలక్ష్మి, గుగులోతు కిషన్ నాయక్, చీమల వెంకటేశ్వర్లు, తేజావత్ బెల్లయ్య నాయక్, మాలోతు ఉదయ్ సింగ్, అజ్మీర శంకర్, భూక్యా మంగిలాల్ నాయక్, భూక్యా దల్ సింగ్ నాయక్, కోరం కనకయ్య, పున్నం భూక్యా చంద్రకళ, మొక్కల శ్రీనివాస్ రావుదొర, భూక్యా శ్రవంతి, బానోతు వెంకటేశ్వర్లు, డాక్టర్ రవిగుగులోతు, దుంగ్రోతు వెంకటేశ్వరరావు, గుండేబోయిన నాగమణి, డాక్టర్ బానోతు సంజయ్ నాయక్, బానోతు వెంకట ప్రవీణ్ నాయక్, డాక్టర్ భూక్యా రామచంద్రునాయక్, నునావత్ రాధా, సాయిశంకర్ పొరిక, కె. వెంకటేశ్వర్లు, మక్కల శ్రీనివాస్ రావు, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఏ.పాపారావు, మాలతో వెంకట్ లాల్, డాక్టర్ బానోతు నాగేశ్వరరావు, శివకుమార్ అంగోతు, పెండికట్ల యాకయ్య, అంగోతు నామోదర్ నాయక్, బానోతు సోమ్లా,

# గురుకుల ఉపాధ్యాయులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి..)

ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల జీతం, బేసిక్ పేతో పాటు ఆరు నెలల ప్రసూతి సెలవులను ప్రభుత్వం ప్రకటించడం చరిత్రాత్మకం నిర్ణయమని పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వ విద్యను చేరువ చేయడంలో భాగంగా మన ఇప్పటికే అద్భుతంగా అమలు చేసిన మన ఊరు మన బడి , మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యకు విశేష ఆదరణతో పాటు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల విపరీతంగా పెరిగిందన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణతో ఉద్యోగులకు భద్రత లభించిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఅర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులందరికీ మారో సారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..

# ప్రజల కోసమే పనిచేస్తున్నా

(మొదటిపేజీ తరువాయి..)

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలో మున్నేరు ముంపు బాధితులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, మున్నేరు ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఆర్సీసీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం చాలా సంతోషంగా ఉందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విలేకర్లతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న అధిక వర్షాల వలన మున్నేరు వరద ఉద్రితి పెరిగి ఖమ్మం రూరల్ మండలాల్లోని కొన్ని గ్రామాలు మంపునకు గురైయ్యాయయని, తద్వారా వందలాధి మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. వరద సంభవించిన ప్రాంతాలలో పర్యటించిన సమయంలో కఠిన పరిస్థితులను చూడాల్సి వచ్చిందని, నిరుపేదల నివాసాలు నీళ్లలో మునిగిపోయి మొత్తం తడిసిపోయి ప్రజలు తల్లాడుతున్న గడ్డు పరిస్థితులను చూశామన్నారు. వరదలు వచ్చినప్పుడల్లా ఇదే పరిస్థితి ఉంటుందని, బిక్కుబిక్కుమంటూ జీవనం గడపాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రజలు చెప్పారన్నారు. 60 ఏండ్ల నుండి ఖమ్మం రూరల్ మండలం ప్రజలు పడుతున్న బాధ గురుంచి మంత్రి పువ్వాడ అజయ్ తో కలిసి సీఎం కేసీఆర్ కి ప్రత్యేకంగా కలిసి వివరించటం జరిగింది.. దీని గురుంచి, పూర్తి వివరాలన్నిటిని సేకరించి సీఎం ఆఫీస్ కు అందించటం జరిగిందన్నారు. రూరల్ మండలం లో వున్నా మున్నేరు ప్రాంత ప్రజల ఇబ్బందులు గమనించి ముఖ్యమంత్రి కేసీఆర్ రిటైనింగ్ వాల్ జు నిర్మాణం కోసం 350 కోట్లు కేటాయించారని, అందుకు హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్‌కు పాలేరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తామని, పైసల కోసం పనిచేసే వాళ్లం కాదన్నారు. ఇక్కడే పుట్టామని, ఈ గడ్డపై పెరిగామని, ఈ గడ్డ అభివద్ధి కోసం తమవంతు ప్రయత్నం చేస్తానని హామినిచ్చారు. ప్రజలందరు కూడా పనులు చేసే పార్టీలను, ప్రభుత్వాలను ఆశీర్వదించాలని కోరారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## కొత్తగూడెంలో కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్ యాత్ర



(కొత్తగూడెం-విజయంన్యూస్)

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని సంజయ్ నగర్ పంచాయతీలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీలను రైతులకు,యువతకు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వరంగల్ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, చేవెళ్ల దళిత-గిరిజన డిక్లరేషన్ అమలు చేసి రైతు, యువత, దళితులు, గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడి కార్మికులకు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు, ఫైలేరియా డయాలిసిస్ పేషంట్లకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మరోసారి హామీనిచ్చారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయడంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5 లక్షల సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భద్రమ్మ, పూనెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు



గౌస్ భాయ్, భావ్ సింగ్, మతిన్ బొమ్మగాని భాస్కర్, అయూబ్ ఖాన్, కొలుపుల అఖిల్, హరీష్ పవన్, రాము, సురేష్, ప్రేమ్ చందు, చిన్న బాలు, సందీప్, చిన్న, సురేష్, బాబు, ఈసుబ్, అయూబ్ ఖాన్, మురళి, ఉప్పల హేమంత్ యాదవ్, సరిత, నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, కనకరాజు, కాకా లక్ష్మయ్య, చిమట నాగేశ్వరావు, నరేష్, కుమార్, ఉదయ్ కుమార్, మహిళా నాయకురాళ్ళు, సరోజినీ, నాగమ్మ , మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యుడిగా నాగా సీతారాములు

బీసీ డిక్లరేషన్ పై పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కమిటీని టీపీసీసీ వేసింది. ఈ కమిటీలో సభ్యుడిగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుకు చోటు కల్పించడం పట్ల కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కాగా ఈ బీసీ కమిటీ బీసీ డిక్లరేషన్ పై పొందుపర్చాల్సిన అంశాలను చూసుకుంటుంది. ఈ నెల 17 లోగా అన్ని డిక్లరేషన్లను ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ అనుకుంటుంది. ఇందులో భాగంగానే పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కమిటీని టీపీసీసీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఆరుగురిని కో చైర్మెన్లుగా, 9 మంది అడ్వైజరీలను, 1 ప్రోగ్రాం కన్వీనర్ తో పాటుగా 37 మంది బీసి నాయకులకు చోటు కల్పించింది.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**ఖమ్మం, సెప్టెంబర్ 5(విజయంన్యూస్):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత భారత తొలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ఘనంగా నివాళి అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు వివిధ తరగతుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి చిన్నారులకు పాఠాలు బోధించారు. డీఈఓగా, హెడ్మాస్టర్‌గా, ఉపాధ్యాయులుగా, పిఈటిగా, స్కూల్ సబ్ స్టాఫ్‌గా విద్యార్థులు చక్కగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యత వివరాలు తెలుసుకోవడానికి స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. గురువు సమాజానికి నిత్యం దిక్సూచిగా దోహదపడుతున్నారన్నారు. ఉపాధ్యాయుల ద్వారానే శిష్యులు ఉన్నతంగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములౌవుతున్నారని పేర్కొన్నారు. స్వయం పాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వస్తున్నాయి..అప్రమత్తంగా ఉండండి

### సమీక్ష సమావేశంలో సీఎస్ శాంతికుమారి

**ఖమ్మం, సెప్టెంబర్ 5(విజయంన్యూస్):**

భారీ వర్షాల నేపధ్యంలో ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళ వారం హైదరాబాద్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని, ముంపు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సీఎస్ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోయే 48 గంటలు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వుండి, అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పరిస్థితులను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇర్రిగేషన్ ఇంజనీర్లు సంబంధిత తహసిల్దార్లతో టచ్ లో వుండాలన్నారు. ఇర్రిగేషన్ ఏఇ లకు వారి పరిధిలోని చెరువులు, కుంటలు, నీటి వనరులపై పూర్తి అవగాహన వుండాలన్నారు. వాగులు పొంగిపొర్లి కల్వర్టుల వద్ద ప్రవాహం అధికమై రాకపోకలు జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదానికి ఆస్కారం వుండి, అవసరమున్నచోట రహదారిని మూసివేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. ప్రమాదమున్న చెరువుల వద్ద ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షం లో చేపలు పట్టుటకు వెళ్లకుండా చూడాలన్నారు. మున్నేరు ముంపు ప్రాంతాన్ని పర్యవేక్షించాలని, మున్నేరు ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, అధికారులు ప్రధాన కార్యస్తానంలోనే ఉంటూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలు, పీఆర్, ఆర్ అండ్ బి రోడ్లపై, కల్వర్టులపై నీరుప్రవహించే ప్రాంతాల్లో రవాణా నిషేధించి, రాత్రి పగలు సిబ్బందితో నిఘా



పెట్టాలన్నారు. రోడ్లపై రవాణా నిషేధించిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రోడ్లను సూచిస్తూ, 2 కి.మీ. ముందుగానే సూచికలు ప్రదర్శించాలని, ప్రవాహం కిరువైపుల ట్రాక్టర్లు అడ్డంగా పెట్టి, సిబ్బందిని కాపలా పెట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని 983 చెరువుల్లో 7 చెరువులు సర్ ప్లస్ ఉన్నట్లు ఆయన అన్నారు. అలుగుల వద్ద చేపలు పట్టకుండా నివారించాలని, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మూసివేతలై సంబంధిత గ్రామాల్లో టాం టాం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఏ ఏ చెరువులు, కుంటలు ప్రమాదకరంగా మారతాయో అంచనా వేసుకొని, తదనుగుణంగా నష్ట నివారణగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఉరుములు, పిడుగులతో ప్రాణ నష్టం జరుగుతున్నట్లు, వీటి నివారణకు దామిని యాప్ పై డౌన్లోడ్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. దామిని యాప్‌తో పిడుగుల గురించి ముందస్తుగా తెలుసుకొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ ఎస్ఇ నర్సింగ రావు, డిఎస్ఇ ధన్ కుమార్ రెడ్డి, జెడ్పి సిఇఓ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఏన్కూరు. సెప్టెంబర్ 5 (విజయం న్యూస్)

ఏన్కూరులో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఉన్నత స్థానాన్ని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజునే ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు. తమ అక్షర జ్ఞానంతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గురువులకు ఆయా పాఠశాలల్లో ఘన సన్మానం జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. కళాశాల జూనియర్ అసిస్టెంట్, సామాజిక సేవకుడు, నంది అవార్డు గ్రహీత ఎం శ్రీనివాసరావును, ప్రిన్సిపల్ హెచ్ వెంకటేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది అందరిని ఘనంగా సన్మానించారు.



## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో ఘణంగా టీచర్స్ డే వేడుకలు

(వైరా-విజయం న్యూస్)

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ ఉంద్రు వరలక్ష్మి గారి అద్వర్యంలో టీచర్స్ డే సందర్భం గా న్యూ లిటిల్ ఫ్లవర్స్ కాలేజ్ నందు మంది టీచర్స్ ను ఘణంగాగా సన్మానించారు. డాక్టర్ శ్రీధర్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భం గా ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి ఫణితి వేదాంత్‌కి 10,000/- లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు మరియు ఇంటర్ విద్యార్థిని రోషితా కి 5,000/- అందించారు అనంతరం మొక్కలు నాటారు కాలేజ్ స్టూడెంట్స్ మధ్యన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమములో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురలీకృష్ణ మాట్లాడుతూ టీచర్స్ డే గురించి వివరించారు. డాక్టర్ శ్రీధర్ గారు పుట్టిన రోజున లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు సహాయం చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభకరరావు, కొమ్మినేని శివప్రసాద్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జలా మహాలక్ష్మి డాక్టర్ భూమేష్, కొర్రా సుమన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ కమిటీని కలిసిన మద్ది శ్రీనివాస్ రెడ్డి

### పాలేరు నుంచి అవకాశం కల్పించాలని వినతి చేసిన మద్ది

(కూసుమంచి-విజయం న్యూస్)



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ ఎంపీ. మురళీధరన్ ను పీసీసీ అధికార ప్రతినిధి, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం దరఖాస్తు చేసుకున్న అశావాహులను స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కలుస్తున్న నేపథ్యంలో మద్ది శ్రీనివాస్ రెడ్డి వెళ్లి కలిసి తన దరఖాస్తును అందజేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ తో గల అనుబంధం గురించి, తాను పార్టీ కోసం చేసిన కార్యక్రమాలను వివరించి, తన బయోడేటా ను అందజేశారు. 2009 నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని, పాలేరు టిక్కెట్ రేసులో ఉన్నప్పటికి ఇతర నాయకులకు అవకాశం కల్పంచినప్పటికి పార్టీని నమ్ముకుని, పార్టీ కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. పార్టీ టిక్కెట్ ఇస్తే కచ్చితంగా యువజన కాంగ్రెస్, ఓబీసీ, ఎస్సీ,ఎస్టీలు తమవైపు ఉన్నారని కచ్చితంగా విజయం సాధించి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇస్తానని అన్నారు.

# సిఎం కేసీఆర్, మంత్రి పువ్వాడకు క్షీరాభిషేకం

### మున్నేరుకు ఆర్సీసీ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం మున్నేరు వరద ఉధృతి శాశ్వత పరిష్కారం చూపించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు ఖమ్మం మున్నేరు కు ఇరు వైపులా ఆర్సీసీ వాల్ నిర్మాణ కోసం సిఎం కేసీఅర్ గారు రూ.690 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి వద్ద సీఎం కేసీఆర్ కి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్నేరు ఘటనను స్వయంగా చూసి చలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మున్నేరు కు ఇరు వైపులా ఆర్.సి.సి వాల్ నిర్మాణ కోసం ప్రభుత్వం రూ.690 కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు త్రీ టౌన్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసి రూ.180 కోట్లతో మున్నేరు పై కేబుల్ బ్రిడ్జి ను మంజూరు చేయడం ఖమ్మం కే అభివృద్ధి ఐకాన్‌గా నిలువనుంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు త్రీ టౌన్‌ను వెనుక బడిన ప్రాంతంగా చూసేవారు అని, కానీ నేడు త్రీ టౌన్ విలువైన ప్రాంతంగా మార్చి వన్నె తెచ్చిన మంత్రి పువ్వాడ కు ధన్యవాదాలు తెలిపారు.. జై పువ్వాడ.. జై జై పువ్వాడ.. అంటు నినాదాలతో హోరెత్తించారు. 75ఏళ్లుగా ఇక్కడ సమస్యను ఇప్పటి వరకు ఏ నాయకుడు పట్టించుకున్న పాపానపోలేదని కానీ మా కష్టాలు చూసిన మంత్రి పువ్వాడ స్పందించినందుకు వారికి మా జీవితాంతం రుణపడి ఉంటామని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ, పసుమర్తి రాంమోహన్, మాజీ కార్పొరేటర్‌లు తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, పాలడుగు పాపారావు, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రాగాని ఉపేందర్, తోట వీరభద్రం, మాటేటి కిరణ్, జాని, మల్లేశం, యాదగిరి, సైదులు, త్రీ టౌన్ ప్రాంత స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హోం మంత్రి అలిని కలిసిన మంత్రి పువ్వాడ



### మందకృష్ణ మాదిగతో భేటి

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ హోంశాఖ మంత్రి మైమూద్ అలీ ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన పేరును ఖరారు చేయడం పట్ల మంగళవారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో కలిసి అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అలీ, పువ్వాడ అజయ్ కుమార్ ను ఆశీర్వదించారు. విజయోస్తు, కచ్చితంగా నువ్వే గెలుస్తావని, మూడవ సారి ప్రభుత్వం రావడం ఖాయమని హోంమంత్రి అన్నారు.

### మంద కృష్ణ మాదిగని కలిసిన మంత్రి పువ్వాడ

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన పేరును ఖరారు చేసిన అనంతరం హైదరాబాద్ కు వెళ్లిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం హైద్రాబాద్ లో మంద కృష్ణ మాదిగని కలిసి మాట్లాడారు.



## కేసీఆర్‌ని ముఖ్యమంత్రిని చేయడమే మనందరి ధ్యేయం:బాణోత్ మదన్ లాల్

(కొణిజర్ల-విజయం న్యూస్)



శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించుకోవాలని రాష్ట్రంలోని ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే మనందరి ధ్యేయం అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ,వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. మంగళవారం రాత్రి కొణిజర్లలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పరిధిలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ను ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ మదన్ లాల్‌కు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభ్యర్థిగా మదనలు గారిని ప్రకటించడం జరిగిందని అందరం ఒకే తాటిపై ఉండి కొణిజర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో తీసుకుపోవడమే ప్రతి ఒక్కరి ధ్యేయం అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో భానోత్ మదన్ లాల్‌ను బాజి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమను చూసి దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలు తెలంగాణ సంక్షేమ పథకాలు కావాలని కోరుకుంటున్నారు అన్నారు, రాష్ట్రంలోని ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త ప్రతిబిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఎవరికి ఎలాంటి తారతమ్యాలు లేవని మనందరం బి ఆర్ ఎస్ కుటుంబమని అంతా కలిసికట్టుగా ఉండి మీ అందరిలో ఒకడిగా ఉంటూ మీకు అండగా ఉంటానని మదన్ లాల్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరం గడపగడప వివరిస్తూ కేసీఆర్ సంక్షేమాన్ని తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు ధ్యేయంగా ముందుకు పోదామని, మీ అందరి సహకారం మీ అందరి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనని మీ అందరి ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని మీ ఆశీస్సులకు ఎప్పుడూ రుణపడి ఉంటానని మదన్ లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సొసైటీ అధ్యక్షులు ,బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలి

## ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, సెప్టెంబర్ 5(విజయం న్యూస్):

జిల్లాలో ఓటరు జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా తయారు చేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం స్థానిక డిపిఆర్సీ భవన సమావేశ మందిరంలో బిఎల్ఓ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాలో నూతన ఓటరు వివరాలు నమోదు చేసేందుకు అనుసరిస్తున్న విధివిధానాల పట్ల అవగాహన కల్గివుండాలన్నారు. బిఎల్ఓ యాప్ పై ప్రతి బిఎల్ఓకి అవగాహన ఉండాలన్నారు. నూతన ఓటరు నమోదు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికులకు, 18 సంవత్సరాలు నిండిన అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆన్ లైన్ లో వచ్చే



దరఖాస్తులను సైతం క్షేత్ర స్థాయిలో బూత్ సాయి అధికారులు విచారించి జాబితాలో చోటు కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో తుది ఓటరు జాబితా ప్రచురణకు ముందు ఒకటికి రెండు సార్లు ఫోటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ స్థాయి అధికారులు సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్ర పరిధిలో ఉన్న వి.ఐ.పి, వి.వి.ఐ.పి., ప్రజా ప్రతినిధుల ఓటు వివరాలు చెక్ చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు జరగాలని, పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చిన ఫారం-7 దరఖాస్తులను పరిశీలించి సదరు ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతివారం నమోదవుతున్న నూతన ఓటరు వివరాలు, తొలగిస్తున్న ఓటరు వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న దివ్యాంగ ఓటర్ల వివరాలు చిరునామా తో మ్యాప్ చేసి పెట్టుకోవాలని, వారి కోసం వాహనాలు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్లు, లాజికల్ ఎర్రర్స్, డెమోగ్రాఫిక్ ఎర్రర్స్ పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో స్వల్ప మెజారిటీతో ఎన్నికల గెలుపోటములు మారిపోతున్నాయని, ప్రతి ఓటు చాలా కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓటరు జాబితా, బిఎల్ఓల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు ఇబ్బందుల లేకుండా చూడండి

## అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, సెప్టెంబర్ 5(విజయంన్యూస్):**

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్, త్రాగునీటి సరఫరా, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు, ఆయుష్ హెల్త్ వెల్ నెస్ కేంద్రాల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరాకు నగరంలో రూ. 229.95 కోట్లతో త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 18 ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం చేపట్టగా, 15 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతా 3 ల పనులు ఈ నెల 20 లోగా పూర్తి కానున్నట్లు ఆయన అన్నారు. 685 కిలోమీటర్ల మేర పైప్ పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. త్రాగునీటి సరఫరాకు ఏ ప్రాంతంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం పూర్తయిన వెంటనే అప్పగించాలని, కమీషనింగ్, పైప్ లైన్ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఖమ్మం డివిజన్ పరిధిలో 35, సత్తుపల్లి డివిజన్ పరిధిలో



15 మొత్తంగా 50 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి, ఒక్కో సబ్ సెంటర్ కి రూ. 20 లక్షల చొప్పున మంజూరు రాగా, ఇప్పటివరకు 47 నిర్మాణాలు గ్రౌండింగ్ అయి, పనులు వివిధ దశల్లో ఉన్నట్లు ఆయన అన్నారు. మిగతా 3 సబ్ సెంటర్ల పనులు వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు, రెన్నోవేషన్ కొరకు రూ. 396.50 లక్షల అంచనాలతో పనులు చేపట్టగా, 4 కేంద్రాల పనులు పూర్తయినట్లు, 8 కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో రూ. 42 లక్షలతో 7 ఆయుష్ హెల్త్ వెల్ నెస్ కేంద్రాల ఏర్పాటుకుగాను, 5 చోట్ల పనులు పూర్తయినట్లు, 2 చోట్ల చివరి దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అధికారులు రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని, మెన్, మెటీరియల్ పెంచి, పనుల్లో వేగం పెంచాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, పీఆర్ ఇఇ లు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, మునిసిపల్ డిఇ లు రంగారావు, స్వరూపారాణి, నవ్యజ్యోతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఏన్కూరు, సెప్టెంబర్ 5 (విజయం న్యూస్)**

సిపిఎం పార్టీ ఎన్కూరు మండల కమిటీ సమావేశం బానోత్ బాలాజీ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రధానంగా వంటగ్యాస్ ధర ఆకాశాన్ని అంటించి ప్రజల నడ్డి విరిచారని ఆయన అన్నారు గత నెలలో 200 రూపాయలు తగ్గించి ప్రజలను పండగ చేసుకోండి అన్నా విధంగా వ్యవహరించడం సరైనది కాదని విమర్శించారు గత ఎన్నికల కంటే ముందు వంట గ్యాస్ ధర 600 ఉందని దానిని రెట్టింపు చేశారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో ఉన్నటువంటి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు ఆనాడు దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇప్పటివరకు రాష్ట్రం మొత్తంలో అక్కడక్కడ ఒకటో రెండో ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి ఎక్కడా సరిగ్గా ఇచ్చింది లేదని ఇచ్చిన చోట సంవత్సరం లోపలనే కూలిపోతున్నాయి అని ఇప్పుడు మరల గృహలక్ష్మి పేరుతో ప్రజలను గ్రామంలో ముంచుతున్నారని మీ సేవలు చుట్టూ తిప్పుతున్నారని దళితుల దళిత బంధు పేరుతో దళితులను పూర్తిగా మోసం చేశారని ఈ పథకం టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఉపయోగపడుతుంది తప్ప దళితులకు ఉపయోగపడటం లేదని ఆయన అన్నారు ఈ నెల పదో తారీకు నుండి 17వ తారీకు వరకు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలను అన్ని మండలాల్లో నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చింతనబోయిన

**ఏన్కూరు సెప్టెంబర్ 5 (విజయం న్యూస్)**

ముదిరాజ్ సంఘ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏన్కూరు మండలం టి ఎల్ పేట గ్రామానికి చెందిన చింతనబోయిన సీతారాములును నియమించారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ నుండి నియామక పు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ ముదిరాజుల అభ్యున్నతికి,సంక్షేమానికి,విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక,రాజకీయ, సాంస్కృతిక రంగాలలో వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చడంలో రాష్ట్ర అధ్యక్షుల వారి ఆదేశానుసారం తగిన రీతిలో బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. సంఘ నాయకులు బైరి శంకర్, పతానం వెంకటేశ్వర్లు, శివయ్య, రాజు, కొప్పెర జానకి రాములు, నర్రా శ్రీనివాస్, కొప్పెర వెంకట నరసయ్య, తదితరులకు సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు.

# తుమ్మల చేరికకు ముహూర్తం ఖరారు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

**రాష్ట్ర రాజకీయాలనే కదిలించే ప్రకటన ఇది.. ఎవరు ఊహించని విధంగా బీఆర్ఎస్ పార్టీ పార్టీ నుంచి బయటకు వచ్చిన అగ్రనాయకుడు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు.. ఆయనోక్కడే కాదు.. మాజీ ముఖ్యమంత్రి తనయురాలు వైఎస్ షర్మిళ తో పాటు రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టిక్కెట్ దక్కని ముఖ్యనాయకులు మాజీ మంత్రి రాజయ్యతో పాటు వేముల వీరేశం లాంటి ఎందరో నాయకులు ఒకే వేదిక పై చేరబోతున్నారు.. ఆ వేదిక కు రంగం సిద్దమైంది.. అందుకు గాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఏర్పాట్లు సిదం చేసే పనిలో నిమగ్నమైయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే**

తెలంగాణ రాష్ట్రంలో అతి కొద్ది నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.. దీంతో ఆ పార్టీలో టిక్కెట్ దక్కని కొందరు నేతలు బీఆర్ఎస్ పై అసమ్మతి జ్వాలను రగిలిస్తున్నారు. అందులో నుంచి బయటకు వచ్చిన ఓ నిప్పు కణిక మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే జనబలం కల్గి, 40 సంవత్సరాల రాజకీయాల్లో అనేక పదవులను అనుభవించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ పార్టీ వదులుకునేందుకు సిద్దమైంది. అందులో భాగంగానే ఆయన కోరుకున్న పాలేరు నియోజకవర్గ టిక్కెట్ ను సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి అవకాశం కల్పించారు. దీంతో మాజీ మంత్రి తుమ్మల బీఆర్ఎస్ పై యుద్ధాన్ని ప్రకటించారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తూనే తన బలగంతో బలం చూపించారు. నాయకన్ గూడెం గ్రామంలోని జిల్లా సరిహద్దుకు వేలాధి వాహనాలు, వేలాధి మంది ప్రజలు, అభిమానులు, అనుచరులు భారీగా తరలిరావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం ఒక్కసారిగా తుమ్మల ర్యాలీ వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎవరు కనివిని ఎరగుని రీతిలో వాహనాలు రావడం, భారీ ర్యాలీ నిర్వహించడంతో గులాబీ దళానికి వణుకుపుట్టిన పరిస్థితి ఏర్పడింది. ఆ విధంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బల నిరూపణలో సక్సెస్ అయ్యారు. అయినప్పటికి సీఎం కేసీఆర్ నుంచి పిలువు రాకపోవడంతో నేరుగా విలేకర్ల సమావేశంలో పాలేరు నుంచి పోటీ చేస్తానని స్పష్టంగా తెల్చి పడేశారు. అయినప్పటికి సీఎం కేసీఆర్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో పాటు కార్యకర్తలు, అనుచరులు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని డిమాండ్ చేస్తుండటం, రోజురోజుకు మద్దతు మరింత పెరుగుతుండటంతో తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమైయ్యారు. కాగా తక్షణమే స్పందించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావును పార్టీలోకి ఆహ్వానించేందుకు పరుగులు తీశారు. ఆయన్ను కలిసి పార్టీలోకి రావాలని కోరారు. కాగా స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు పార్టీలోకి వచ్చే విషయంపై మౌనంగా ఉంటూనే కార్యకర్తల అభిష్టం మేరకు నడుచుకుంటానని తెల్చి చెప్పారు. కాగా తుమ్మల నాగేశ్వరరావు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పోన్లో మాట్లాడి ఈనెల 6న ఢిల్లీకి రావాలని పిలిచినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈనెల 6న ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా, సోనియా, రాహుల్ గాంధీ అతి త్వరలోనే తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటన ఊహించని విధంగా రద్దు అయ్యిందనే చెప్పాలి.

### భారీ వాహనాలు ర్యాలీ.. జన సమీకరణతో హైదరాబాద్కు..?

తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ లో చేరేందుకు హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. అందుకు గాను ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వేలాధి వాహనాలను, లక్షలాధి మంది జనసమీకరణతో భారీ ర్యాలీగా హైదరాబాద్ కు వెళ్లాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుకుంటున్నట్లు తెలుస్తోంది.. ఆ ర్యాలీ, ఆ జన సమీకరణతో తెలంగాణ లో కచ్చితంగా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పే విధంగా బహిరంగ సభను, జాయినింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఒక్క అవకాశం ప్లీజ్..



(మొదటిపేజీ తరువాయి..)

వారిని కలిసేందుకు జిల్లా నుంచి అశావాహులు గాంధీభవన్ కు తరలివెళ్లారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా రాజకీయా పరిస్థితులను వివరించారు. అనంతరం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు దరఖాస్తులు చేసుకున్న అశావాహుల లిస్ట్ ను స్క్రీనింగ్ కమిటీకి అందజేశారు. అలాగే ఖమ్మం నియోజకవర్గానికి అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసిన ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహ్మద్ జావిద్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధర్ను, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మహమ్మద్ సిద్దికిలను కలిసి ఖమ్మం అసెంబ్లీ టికెట్ తనకే కేటాయించాలని ప్రత్యేకంగా కోరారు. పాలేరు టిక్కెట్ ను ఆశిస్తున్న రాయల నాగేశ్వరరావు, వైరా టిక్కెట్ ను ఆశిస్తున్న మాలోతు రాందాసు నాయక్, సత్తుపల్లి టిక్కెట్ ఆశిస్తున్న మానవతరాయ్, ఇల్లందు టిక్కెట్ ను ఆశిస్తున్న డాక్టర్ రవి నాయక్, కొత్తగూడెం టిక్కెట్ ఆశీస్తున్న పోట్ల నాగేశ్వరరావు తదితరులు గాంధీభవన్ లో ఉన్న స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ ను కలిసి తమకు టిక్కెట్ కేటాయించాలని కోరారు. వారు పార్టీ కోసం చేసిన పనులను వివరించారు. టికెట్ తనకు ఇస్తే గెలిచే అవకాశాలను, స్థానికంగా ఉన్న సామాజిక సమీకరణాలను వారికి వివరించినట్లు తెలిసింది. ఖమ్మం నియోజకవర్గంలో మైనారిటీలు, కమ్మ సామాజిక వర్గం, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని జావిద్ వివరించారు. ఖమ్మం నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఓట్లున్న మైనారిటీలు, 40 వేల ఓట్లున్న కమ్మ సామాజిక వర్గం, బీసీలు ఎస్సీ, ఎస్సీ, ఎస్టీలు.. తనకు టికెట్ ఇస్తే.. పార్టీకి అనుకూలంగా మరే అవకాశాల్ని వారికి జావేద్ వివరించారు. మైనారిటీ కావడంతో.. ముస్లింలు, క్రిస్టియన్లు, ఇతర మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేస్తారని చెప్పారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రభావం వల్ల, స్థానికంగా వారి కోసం గత పదేళ్లుగా అధికార పార్టీతో చేస్తున్న పోరాటాల వల్ల.. వారాంత కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా అన్ని డివిజన్లో ప్రత్యేకంగా అన్ని విభాగాల కాంగ్రెస్ కమిటీలని నియమించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని పూర్తిగా బలోపేతం చేయడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలు తెలిసిన వాడిగా పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. 1990లో ఎన్.ఎస్.యూ.ఐ ద్వారా కాంగ్రెస్ లోకి వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం ఆహర్నిశలు పని చేశానని చెప్పారు. యూత్ కాంగ్రెస్, సేవాదల్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్, సంఘం, కాంగ్రెస్ పార్టీ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్, నెహ్రు యువ కేంద్రం, ప్రస్తుతం ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,, పీసీసీ మెంబర్ గా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ పీసీసీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక 2003లో కరెంట్ ఉద్యమంలో ప్రత్యేకంగా పాల్గొన చరిత్ర ఉంది. ప్రస్తుతం మంత్రి పువ్వడ అజయ్ కుమార్ చేస్తున్న అవినీతి అరాచకాలపై తిరుగులేని పోరాటాన్ని చేస్తున్నట్లు చెప్పారు. మంత్రికి వ్యతిరేకంగా మానవ హారాలు, క్షేత్ర స్థాయి ఉద్యమాలు, దిష్టి కొమ్మల దహనాలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి పలు కేసులు కూడా నమోదు అయినట్లు వారికి వివరించారు. అలాగే . పాలేరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉన్నారని, ఇప్పటికే అనేక దఫాలుగా కాంగ్రెస్ విజయం సాధించిందని, అవకాశం ఇస్తే గెలిచి వస్తానని రాయల నాగేశ్వరరావు చైర్మన్ కు హామినిచ్చారు. వైరా నియోజకవర్గం పరిస్థితులపై మాలోతు రాందాసు నాయక్ వివరించారు.

# మూడు గ్రామాలకు సాగునీటి మోక్షం

- భక్తరామదాసు ప్రాజెక్టు నుంచి ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం
- రూ.1.19 కోట్ల బడ్జెట్ని మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

(కూసుమంచి-విజయం న్యూస్)

ఎన్నో ఏళ్లుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న రైతులు, ప్రజల కోరిక అతిత్వరలోనే నేరవేరనుంది.. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చొరవతో రైతులు, ప్రజల కోరిక తీరనుంది.. పదేళ్ల క్రితం వరకు అత్యంత కరువు ప్రాంతంగా పేరొందిన పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు పాలేరు జలాశయం బ్యాక్ వాటర్ పై భక్తరామదాసుప ప్రాజెక్టును నిర్మాణం చేయగా, ఆ ప్రాజెక్టు నుంచి మూడు మండలాలకు సాగునీటిని అందించారు. దీంతో రెండు దఫాలుగా పంటలు సాగులోకి వచ్చాయి. అయితే కొన్ని గ్రామ పంచాయతీలకు నీళ్లు అందకపోవడంతో ఆ గ్రామాల రైతులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి వినతి చేశారు. కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండా, సంధ్యతండా, తిరుమలాయపాలెం మండలంలోని రాజారం,పైనంపల్లి,హాల్ తండ గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 4,500 ఎకరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందించటం కోసం ప్రత్యేక పైప్ లైన్ కొరకు నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కాగా స్పందించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కు వినతి చేశారు. దీంతో స్పందించిన సీఎం కేసీఆర్ తక్షణమే ఆ కొన్ని గ్రామ పంచాయతీలకు పైప్ లైన్ నిర్మాణం కోసం రూ. 1.19 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేయడంతో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆ పంచాయతీలతో పాటు తిరుమలాయపాలెం మండలం



సుబ్లేడు చెరువుకు నీటిని అందించడానికి ప్రత్యేక పైప్లైన్ మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సీఎం కేసీఆర్ కు, అర్థిక శాఖ మంత్రి తన్నీరు హారీష్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆయా గ్రామాల రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు చెబుతున్నారు. రైతుల కోరిక తీర్చిన ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవిస్తున్నారు. అలాగే పాలేరు నియోజకవర్గంలోని అతి కొద్ది రోజుల్లోనే మరో జీవో విడుదల చేయించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు చెబుతున్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.